Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
16-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 34

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## పేపర్-1 కఠినం.. పేపర్-2 మధ్యస్థం..

**గ్రూప్-2 మొదటి రోజు పరీక్షలు ప్రశాంతం..**


**జీఎస్ పేపర్ కఠినంగా వచ్చిందన్న అభ్యర్థులు**

**దరఖాస్తు చేసినవారిలో 46 శాతం మందే హాజరు**

**నేడు మరో రెండు పేపర్ల పరీక్ష**

హైదరాబాద్/అనంతగిరి: టీజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షలు ఆదివారం మొదటిరోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో మొదటి, రెండో పేపర్ పరీక్షలు నిర్వహించగా, సోమవారం మూడు, నాలుగు పేపర్ల పరీక్షలు నిర్వహిస్తున్నారు. టీజీపీఎస్సీ ఇప్పటికే జారీచేసిన గ్రూప్స్ నోటిఫికేషన్లలో ఇదే చివరిది. ఇప్పటికే గ్రూప్%-%1, గ్రూప్%-%3 పరీక్షలు పూర్తికాగా.. గ్రూప్%-%4 ఉద్యోగాలను భర్తీ కూడా చేశారు. కాగా, ఆదివారం నిర్వహించిన గ్రూప్%-%2 మొదటి పేపర్ జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీ కఠినంగా వచ్చిందని అభ్యర్థులు తెలిపారు. అభ్యర్థి విషయ పరిజ్ఞానాన్ని లోతుగా పరిశీలించేలా ప్రశ్నపత్రం ఉందని మెజార్టీ అభ్యర్థులు చెప్పారు. ఇస్రో, జాతీయ అవార్డులు, ఖేలో ఇండియా, కాగ్, విద్యుత్ వాహనాలు, నీతి అయోగ్, వికలాంగులు, సీనియర్ సిటీజన్స్, జాగ్రఫీ, ఐఐటీలపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఎంచుకునేందుకు ఎక్కువ సమయం పట్టిందని వెల్లడించారు. దీంతో అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేందుకు సమయం సరిపోలేదని ఎక్కువ మంది అభ్యర్థులు తెలిపారు.

2లో



# నేడు అసెంబ్లీ పునఃప్రారంభం

**నేడు ప్రశ్నోత్తరాలు.. సంతాపాలు, రెండు బిల్లులు, స్వల్పకాలిక చర్చ**

**బెల్టుషాపుల మూసివేత, పెండింగ్ బిల్లులు, టీజీఐఐసీ పార్కులపై ప్రభుత్వ సమాధానం**

**స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు మరో బిల్లు ప్రవేశపెట్టనున్న సర్కారు**

**పర్యాటక విధానంపై అసెంబ్లీ, మండలిలో స్వల్పకాలిక చర్చ**

**అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం పునఃప్రారంభం కానున్నాయి. శాసనసభతోపాటు మండలి కూడా ఉదయం 10:30 గంటలకు భేటీ కానున్నాయి. ఈనెల 9వ తేదీన ప్రారంభమైన శీతాకాల సమావేశాలు తొలిరోజు భేటీ అనంతరం సోమవారానికి వాయిదా పడిన విషయం తెలిసిందే. రెండోరోజు ఎజెండాలో భాగంగా రెండు సభల్లోనూ తొలుత ప్రశ్నోత్తరాలు ఉంటాయి.**

హైదరాబాద్: అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం పునఃప్రారంభం కానున్నాయి. శాసనసభతోపాటు మండలి కూడా ఉదయం 10:30 గంటలకు భేటీ కానున్నాయి. ఈనెల 9వ తేదీన ప్రారంభమైన శీతాకాల సమావేశాలు తొలిరోజు భేటీ అనంతరం సోమవారానికి వాయిదా పడిన విషయం తెలిసిందే. రెండోరోజు ఎజెండాలో భాగంగా రెండు సభల్లోనూ తొలుత ప్రశ్నోత్తరాలు ఉంటాయి.



2లో



## న్యూఢిల్లీ నుంచి కేజ్రీవాల్ పోటీ

**ఆప్ తుది జాబితా విడుదల**

న్యూఢిల్లీ15: త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) 38 మంది అభ్యర్థులతో

2లో



## చలి గుప్పెట ఉత్తరాది

న్యూఢిల్లీ: ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్‌లతో పాటు ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు చలి తీవ్రతతో గజగజ లాడుతున్నాయి. చాలా చోట్ల ఆదివారం ఉష్ణోగ్రతలు పడిపోయాయి.

2లో



## లొంగుబాటా.. దాడులా...

**మీరే తేల్చుకోండి నక్సలైట్లకు అమిత్ హెచ్చరిక**

**జనజీవనంలో కలవాలని హితవు**

రాయ్‌పూర్: లొంగిపోవడమా, తీవ్ర పరిణాలు ఎదుర్కోవడమా ఏదో ఒకటి



## జాకీర్ హుస్సేన్ కన్నుమూత

**అమెరికాలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన తబలా విద్వాంసుడు**

**భారత శాస్త్రీయ సంగీతంలో తనదైన ముద్ర**

**ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు కైవసం**

న్యూఢిల్లీ: ప్రపంచ ప్రఖ్యాత తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ (73)కన్నుమూశారు. హృద్రోగ సంబంధ సమస్యలతో రెండు వారాలుగా ఆయన అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చేర్చగా మరణించారని ఆయన స్నేహితుడు, ఫ్లూటిస్ట్ రాకేశ్ చౌరాసియా తెలిపారు.

## అప్పులపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

2లో



**రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి**

**రైతులకు వివిధ పథకాలతో రూ.50,933 కోట్లు అందించాం**

**భూమిలేని పేదలకు రూ.12 వేలు.. ఈనెల 28న శ్రీకారం**




## సీఎం రేవంత్ తెలంగాణ ద్రోహి

**ఆయన ఏనాడూ జై తెలంగాణ అనలేదు**

**ప్రజా యుద్ధనౌక గద్దర్ లేకుండా ఏ ఉద్యమాలూ లేవు: హరీశ్‌రావు**




# నేడు అసెంబ్లీ పునఃప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి జ్యోతి, ఊకె అబ్బయ్య, డి.రామచంద్రారెడ్డిల మృతి పట్ల అసెంబ్లీలో సంతాప తీర్మానాలను ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. వీరికి సంతాపం తెలిపిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ వర్సిటీ, తెలంగాణ విశ్వవిద్యాలయాల బిల్లు(సవరణ)%-%2024ను ప్రవేశపెడతారు. ఈబిల్లులపై చర్చించి ఆమోదం తెలిపిన అనంతరం 'తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక విధానం'పై స్వల్పకాలిక చర్చ ఉంటుంది. శాసనమండలిలోనూ ప్రశ్నోత్తరాల అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఎన్.ఇంద్రసేనారెడ్డి మృతి పట్ల సంతాప తీర్మానం, అనంతరం పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ జరుగుతుంది. ఈ మేరకు సోమవారం ఎజెండాను అసెంబ్లీ కార్యదర్శి వి.నర్సింహాచార్యులు విడుదల చేశారు. పలు కీలక ప్రశ్నలు: అటు అసెంబ్లీ, ఇటు మండలిలో పలు కీలక ప్రశ్నలపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వనుంది. గ్రామ పంచాయతీల్లో బీటీ రోడ్లు, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల క్రమబద్ధీకరణ, స్థానిక సంస్థలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు, ముదిరెడ్డిపల్లి చెరువులో నీటి కాలుష్యం, రాష్ట్రంలో నూతన టీజీఐఐసీ పార్కుల ఏర్పాటు, పర్యాటకానికి ప్రోత్సాహం, ఓయూలో బీఈ విద్యార్థుల డిటెన్షన్, రాష్ట్రంలోని బెల్టుషాపుల మూసివేత, ఐవీఎఫ్ కేంద్రాలు, జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలపై సభ్యులు అడిగే పలు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం సమాధానం ఇవ్వడంతోపాటు ఈ అంశాల్లో అనుసరించే విధానాలను వెల్లడించనుంది. మండలిలో రాష్ట్రంలో టైగర్ రిజర్వుల అభివృద్ధి, ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ భవనాల నిర్మాణం, కొత్త రేషన్‌కార్డుల జారీ, తేనెటీగలు, పట్టు పురుగల పరిశోధన కేంద్రం ఏర్పాటు, వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీ, రేషన్ డీలర్ల గౌరవ వేతనం, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం, తెలంగాణలో టీటీడీ ఆస్తులు, కొత్త బీసీ గురుకులాల ఏర్పాటు, జిల్లాల



పునర్వ్యవస్థీకరణలపై ప్రభుత్వం సమాధానం ఇస్తుంది.

**సమావేశాలు ఎప్పటివరకు?**

అసెంబ్లీ శీతాకాల సమావేశాలను ఎప్పటివరకు కొనసాగించాలన్న దానిపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సోమవారం నిర్ణయం తీసుకోనున్నారు. ప్రశ్నోత్తరాల అనంతరం స్పీకర్ చాంబర్‌లో జరిగే సభా వ్యవహారాల సలహా కమిటీ భేటీలో సభను ఏఏ రోజుల్లో, ఎన్ని రోజుల పాటు నడిపించాలన్న దానిపై చర్చించిన అనంతరం అధికారికంగా ప్రకటిస్తారు. శీతాకాల సమావేశాలు ఈ వారం మొత్తం సాగే అవకాశాలున్నాయని తెలుస్తోంది. దీనిపై బీఏసీలో తుది నిర్ణయం జరగనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాలు కొత్త ఆర్‌వోఆర్ చట్టం, కులగణన, రైతు భరోసా తదితర అంశాల ఎజెండాగా కొనసాగుతుందని తెలుస్తోంది.



# హుస్సేన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

మరణించే సమయంలో హుస్సేన్ పెద్ద కుమారుడు, తబలా కళాకారుడు అల్లా రఖా తండ్రి వద్దే ఉన్నారు. హుస్సేన్ మృతికి పలువురు సంగీతకారులు, నటులు, రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. 1951లో ముంబైలో జన్మించిన జాకీర్ తండ్రి ఉస్తాద్ అల్లా రఖా ఖాన్ కూడా ప్రముఖ తబలా సంగీతకారుడే. భారత శాస్త్రీయ సంగీతంలో జాకీర్ తనదైన ముద్ర వేశారు. తండ్రి వద్దనే సంగీతాన్ని అభ్యసించి ఏడేండ్ల వయసులోనే ఆయన కచేరీలలో తబలా వాయించే వారు. ముంబైలో గ్రాడ్యుయేషన్, జాకీర్ యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ నుంచి సంగీతంలో డాక్టోరల్ డిగ్రీని పూర్తి చేశారు.

**ఎన్నో అవార్డులు.. రివార్డులు**

ఆరు దశాబ్దాల సంగీత ప్రస్థానంలో హుస్సేన్ ప్రతిష్టాత్మకమైన ఐదు గ్రామీ అవార్డులు గెల్చుకున్నారు. పలు భారత, అంతర్జాతీయ కళాకారులతో ఆయన ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రదర్శనలు ఇచ్చారు. జాకీర్ హుస్సేన్ 1991లో సంగీత నాటక అకాడమీ అవార్డు పొందారు. 2016లో అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వైట్‌హౌస్‌కు ఆహ్వానం పొందిన తొలి భారతీయ సంగీతకారుడు హుస్సేనే. ఆయన సేవలకు భారత ప్రభుత్వం1988లో పద్మశ్రీ, 2002లో పద్మ భూషణ్, 2023లో పద్మ విభూషణ్ అవార్డులతో సత్కరించింది. 1999లో అమెరికా ఆయనకు నేషనల్ హెరిటేజ్ ఫెలోషిప్ ప్రదానం చేసినప్పుడు భారత శాస్త్రీయ సంగీతానికి ప్రపంచ రాయబారిగా గుర్తింపు పొందారు. అతను 1973లో ఇంగ్లిష్ గిటారిస్ట్ జాన్ మెక్‌లాగ్లిన్, వయోలిన్ వాద్యకారుడు ఎల్ శంకర్, పెర్కెషన్ వాద్యకారుడు టీహెచ్ విక్కు వినాయక్‌రామ్‌తో కలిసి చేసిన సంగీత ప్రాజెక్టు సంగీత ప్రియులను కొత్త లోకంలోకి తీసుకువెళ్లింది. జాకీర్ హుస్సేన్ నటుడు కూడా. ఆయన శశికపూర్‌తో ఒక హాలీవుడ్‌తో పాటు పలు బాలీవుడ్ చిత్రాలలో నటించారు.

# న్యూఢిల్లీ నుంచి కేజ్రీవాల్ పోటీ

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం తుది జాబితాను విడుదల చేసింది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ స్థానం నుంచి పోటీ చేస్తుండగా ముఖ్యమంత్రి అతిశీ గతంలో పోటీ చేసిన కల్కాజీ స్థానం నుంచే పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ ఎక్స్ ద్వారా బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఆ పార్టీకీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరూ లేరని ఆయన ఎద్దేవా చేశారు. తమ పార్టీ పూర్తి విశ్వాసంతో, పూర్తి సన్నద్ధతతో ఎన్నికల్లో పోటీ చేస్తోందని కేజ్రీవాల్ తెలిపారు. బీజేపీకి అవే కొరవడ్డాయని ఆయన విమర్శించారు.

# చలి గుప్పెట ఉత్తరాది

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో గరిష్ఠ ఉష్ణోగ్రత 23.2 డిగ్రీలుగా నమోదైంది. సాధారణం కంటే ఇది 0.2 డిగ్రీలు తక్కువ. అయితే, కనిష్ఠ ఉష్ణోగ్రత ఒక్కసారిగా 4.9 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. సాధారణం కంటే ఇది 3.1 డిగ్రీలు తక్కువ. ప్రస్తుతానికి శీతల గాలులు లేవని వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. పంజాబ్, హరియాణాల్లో మాత్రం చలి తీవ్రత ఎక్కువగానే ఉందని ఐఎండీ పేర్కొంది. అత్యల్పంగా ఫరీద్‌కోట్‌లో 1 డిగ్రీ సెల్సియస్ నమోదైంది. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్, భటిండాల్లో కనీస ఉష్ణోగ్రతలు వరుసగా 2 డిగ్రీలు, 4.6 డిగ్రీలు నమోదయ్యాయి. హరియాణాలోని హిస్సార్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత 1.7 డిగ్రీలుగా ఉంది. రాజస్తాన్‌లోని ఫతేపూ ర్‌లో వరుసగా మూడో రోజు ఆదివారం కూడా మైనస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హిమాచల్‌లోని కొండ ప్రాంతంలో శీతల గాలుల తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు ఐఎండీ వివరించింది. ఉనాలో శీతల గాలుల ప్రభా వంతో 0.2 డిగ్రీలు, సుందర్‌నగర్‌లో 0.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే సమయంలో, సొలాన్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు అత్యధికంగా 24.7 డిగ్రీలు, సిమ్లాలో 19 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శ్రీనగర్‌లో %-%3.4 డిగ్రీలు, గుల్మార్గ్‌లో %-%4.8 డిగ్రీల ఉష్ణోగ్రతలున్నట్లు వెల్లడించింది.

# లొంగుబాటా.. దాడులా...

(మొదటి పేజీ తరువాయి)

తేల్చుకోవాలని నక్సలైట్లకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా హెచ్చరికలు జారీ చేశారు. "వెంటనే ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవండి. లేదంటే భద్రతా దళాల దాడులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి" అని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో 2026 మార్చి చివరి నాటికి నక్సలిజాన్ని పూర్తి నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయన్నారు.నక్సలిజం నుంచి ఛత్తీస్ విముక్తి పొందినప్పుడే దేశమంతా ఆ ముప్పు నుంచి బయటపడుతుందన్నారు. అమిత్ ఆదివారం చత్తీస్‌గఢ్‌లో పర్యటించారు. రాయ్‌పూర్‌లో ప్రెసిడెంట్స్ పోలీసు కలర్ అవార్డు ప్రదానోత్సవంలో మాట్లాడారు. జగదల్‌పూర్‌లో బస్తర్ ఒలింపిక్స్ క్రీడోత్సవాల్లో ప్రసంగించారు. తీవ్రవాదాన్ని అరికట్టడంలో ఛత్తీస్ పోలీసులు ఏడాదిగా గణనీయమైన పురోగతి సాధించారని ప్రశంసించారు. "లొంగిపోయిన నక్సలైట్ల పునరావాసానికి రాష్ట్ర ప్రభుత్వం అద్భుత విధానం అమలు చేస్తోంది. తీవ్రవాదులు హింసకు స్వస్తి పలికి రాష్ట్ర ప్రగతికి చేయూతనందించాలి" అని పిలుపునిచ్చారు.

**ఏడాదిలో 287 మంది హతం**

ఛత్తీస్‌గఢ్‌లో గత ఏడాదిలో 287 మంది నక్సలైట్లు మరణించారని, 1,000 మంది అరెస్టయ్యారని, 837 మంది లొంగిపోయారని అమిత్ వివరించారు. నక్సలిజంపై పోరాటంలో పురోగతికి ఈ గణాంకాలే నిదర్శనమన్నారు. "ఏడాదిలో 14 మంది నక్సల్స్ అగ్ర నేతలు హతమయ్యారు. నక్సల్స్ హింసాకాండలో మరణించిన భద్రతా సిబ్బంది, సాధారణ పౌరుల సంఖ్య 100లోపే. నాలుగు దశాబ్దాల్లో ఇదే అతి తక్కువ.

మావోయిస్టుల దాడుల్లో భద్రతా సిబ్బంది, పౌర మరణాలు 70 శాతం తగ్గాయి. నక్సలిజంపై చివరిదెబ్బ కొట్టడానికి కేంద్ర, రాష్ట్ర బలగాలు సిద్ధంగా ఉన్నాయి. ప్రెసిడెంట్స్ పోలీసు కలర్ పురస్కారం అందుకోవాలంటే కనీసం పాతికేళ్లు సేవలందించి ఉండాలి. కానీ ఛత్తీస్‌గఢ్‌లో 2000లో ఏర్పాటైనా రాష్ట్ర పోలీసు దళానికి ఈ అవార్డు దక్కడం హర్షణీయం. పోలీసుల అంకితభావం, త్యాగం, ధైర్యసాహసాలే ఇందుకు కారణం. జమ్మూకశ్మీర్ కంటే బస్తర్ అందమైన ప్రాంతం. నక్సలిజం అంతమైతే ఇక్కడికి పర్యాటకులు భారీగా వస్తారు" అని అన్నారు.

**వేసక్టమీ చేసుకుంటేనే పెళ్లి**

"కుటుంబ నియంత్రణ ఆపరేషన్. నక్సలైట్లలో తరచూ వినిపించే మాట. దళంలో ఉండగా పెళ్లి చేసుకోవాలంటే ముందు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకోవాలి. లేకపోతే పెళ్లికి అనుమతివ్వరు. అగ్రనేతల ఆదేశాలతో బలవంతంగానైనా ఆపరేషన్ చేయిస్తారు. నాకూ అలా ఆపరేషన్ చేయించారు" అని తెలంగాణకు చెందిన మాజీ మావోయిస్టు వెల్లడించారు. "ఆయుధాలు వదిలేసి లొంగిపోయి సాధారణ జీవితం మొదలు పెట్టాక సంతానం కావాలనిపించింది.

మళ్లీ ఆపరేషన్ చేయించుకుని ఒక బాబుకు తండ్రినయ్యా" అని హోం మంత్రి అమిత్ షాకు తన అనుభవం వివరించారు. లొంగిపోయిన నక్సలైట్లతో ఆయన జగదల్‌పూర్‌లో ప్రత్యేకగా సమావేశమయ్యారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల మాజీ నక్సల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. "దళంలో స్త్రీ, పురుష సభ్యులు పెళ్లాడటం పరిపాటి. పిల్లలు పుడితే వారి సంరక్షణ, అడవుల్లో తిరగడం కష్టమవుతుందని, ఉద్యమానికీ ఇబ్బందని అగ్ర నేతలు చెబుతుంటారు. అందుకే నక్సలైట్లకు వేసక్టమీ తప్పనిసరి చేశారు" అని వారన్నారు.

# సీఎం రేవంత్ తెలంగాణ ద్రోహి

(మొదటి పేజీ తరువాయి)

సిద్దిపేట జోన్: సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ద్రోహి అని, ఆయన ఏనాడూ జై తెలంగాణ అనలేదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ సాహిత్య పుస్తకావిష్కరణ సభలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అవార్డుల పేరుతో తన మరకలను కడిగేసుకొనే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మను తీసేసి, విగ్రహ రూపాన్ని మార్చడం నచ్చకనే కవి నందిని సిధారెడ్డి ప్రభుత్వ ఇవ్వజూపిన నజరానా, ఇంటి స్థలాన్ని తిరస్కరించారని తెలిపారు. రూ.కోటి రూపాయలు ముఖ్యం కాదని, మూడు కోట్ల తెలంగాణ ప్రజల ఆదరాభిమానాలే ముఖ్యమని చాటిన నందిని సిధారెడ్డి ఎంతో గొప్పవారని అభినందించారు.

**మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర**

తెలంగాణ ఉద్యమానికి గద్దర్ ప్రజాగొంతుకగా నిలిచారని హరీశ్‌రావు అన్నారు. ఆయన లేనిది ఏ ఉద్యమం లేదు.. మలిదశలోనూ గద్దర్ కీలక పాత్ర పోషించారు అని కొనియాడారు. గద్దర్ పోరాటం భావితరాలకు తెలిసేలా పుస్తకాలు ముద్రించటం మంచి ఆలోచన అని ప్రశంసించారు. తండ్రి పోరాటాన్ని, గొప్పతనాన్ని రేపటి తరాలకు అందించి నిజమైన వారసుడు అనిపించుకున్నారని గద్దర్ కుమారుడు సూర్యకిరణ్‌ను అభినందించారు. గద్దర్ పాట ఉన్నంత కాలం ప్రజల మధ్య ఆయన సజీవంగా ఉంటారన్నారు. సిద్దిపేటలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేసే ఆలోచన అభినందనీయమని, గద్దర్ జీవిత చరిత్రతో కూడిన డాక్యుమెంటరీ తయారీ చేయాలని, అందుకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

## అప్పులపై బీఆర్ఎస్
# తప్పుడు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం వన్‌టౌన్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎడాపెడా అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, ఇప్పుడు ఆ అప్పులపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల కాలంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7,11,911 కోట్ల అప్పులు చేసి ప్రజలపై తీరని భారం మోపిందన్నారు.రాష్ట్రానికి తెచ్చిన అప్పులను బీఆర్ఎస్ నాయకులు దోచుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన అప్పులతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే వాళ్లు తెచ్చిన అప్పులు తీరుస్తున్నామని పేర్కొన్నారు. ఖమ్మం డీసీసీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీనే అప్పుల పాలు చేయగా.. ఇప్పుడు హరీశ్‌రావు, కేటీఆర్ గాయిగత్తర చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలను శ్వేతపత్రం ద్వారా విడుదల చేసి ప్రజల ముందు ఉంచామని భట్టి గుర్తుచేశారు. రానున్న సంక్రాంతికి రైతు భరోసా డబ్బు సైతం జమ చేస్తామని, ఇప్పటివరకు మొత్తం రూ.50,953 కోట్లను రైతుల కోసం ఖర్చు చేశామని వివరించారు.

**పేదలకు రెండు విడతలుగా సాయం**

ఈ నెల 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భూమి లేని నిరుపేదలకు రూ.12 వేల చొప్పున రెండు విడతలుగా సాయం అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు వరంగల్, రామగుండం, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలు నెలకొల్పేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేసి రైతులకు వారంలోపే డబ్బులు, సన్నాలకు బోనస్‌ను సైతం అందిస్తున్నామని తెలిపారు.అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఓఆర్ఆర్%-%ట్రిపుల్ ఆర్ మధ్య ఇండస్ట్రియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు అందిస్తామని చెప్పారు. వసతి గృహాల్లో నూతనంగా పెంచిన డైట్ చార్జీలతో ప్రభుత్వంపై ఏడాదికి రూ. 541 కోట్ల భారం పడుతుందని చెప్పారు.



# పేపర్-1 కఠినం.. పేపర్-2 మధ్యస్థం..

పేపర్-2లో హిస్టరీ, పాలిటీ, సొసైటీకి సంబంధించిన ప్రశ్నల్లో హిస్టరీ కఠినంగా ఉండగా, పాలిటీ కాస్త సులభంగా ఉందని పేర్కొన్నారు. సొసైటీపై ప్రశ్నలు మధ్యస్తంగా ఉన్నాయని పలువురు అభ్యర్థులు చెప్పారు. ప్రధానంగా తెలంగాణ హిస్టరీపై అడిగిన ప్రశ్నలు తికమకపెట్టేలా ఉన్నాయని తెలిపారు. కొందరు అభ్యర్థులు మాత్రమే ఈ ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వగలరని పేర్కొన్నారు.


**46.3 శాతమే హాజరు**

గ్రూప్%-%2 పరీక్ష మొదటిరోజు సగానికిపైగా అభ్యర్థులు హాజరుకాలేదు. మొత్తం 783 ఉద్యోగాల కోసం 5,51,855 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 74.96 శాతం మంది హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. పేపర్%-%1 పరీక్షకు 2,57,981 మంది (46.75%), పేపర్-2 పరీక్షకు 2,55,490 మంది (46.30%) మాత్రమే హాజరయ్యారు. అయితే పరీక్షల నిర్వహణ పూర్తయ్యి జవాబు పత్రాలు మొత్తం అందిన తర్వాత హాజరు శాతంపై స్పష్టత వస్తుందని టీజీపీఎస్సీ వర్గాలు తెలిపాయి.

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి డెంటల్ కాలేజ్ సెంటర్ (కేంద్రం కోడ్ 4419) లో ఓ అభ్యర్థి వద్ద మొబైల్ ఫోన్ లభించటం కలకలం రేపింది. హాల్‌టికెట్ నంబర్ 2284419441 కలిగిన అభ్యర్థి వద్ద మొబైల్ ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకు న్నారు. ఆ అభ్యర్థి పరీక్ష రాయకుండా అడ్డుకొని పోలీసులకు అప్పగించారు. అతడిపై మాల్‌ప్రాక్టీస్ చట్టం 25/97 కింద చర్యలు తీసుకొంటామని టీజీపీఎస్సీ కార్యదర్శి ఇ.నవీన్ నికోలస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్%-%2 పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,368 కేంద్రాలు ఏర్పాటుచేశారు.

# హైదర్‌గూడ శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయ కమిటి చైర్మన్‌గా పొట్ట శంకర్ నియామకం





**గండిపేట్(క్రైం మిర్రర్):** అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి అందజేస్తానని నూతన అధ్యక్షులు పొట్ట శంకర్ వెల్లడించారు. దేవాలయ కమిటి మాజీ చైర్మన్ అర్రమం అశోక్ అధ్యక్షతన ఆదివారం దేవాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకునారు. కమిటి చైర్మన్‌గా పొట్ట శంకర్, అధ్యక్షులుగా బర్ల జంగయ్య, కోశాధికారిగా పొతిగంటి మహేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటి రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా హైదర్‌గూడ శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయ కమిటి చైర్మన్ పొట్ట శంకర్ మాట్లాడుతూ కొరిన కోరికలు తీర్చే నల్లపోచమ్మ దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. రానున్న పండుగల సందర్భంగా ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఇందుకు కమిటి సభ్యులతో పాటు ప్రజల సహాయ సహకారాలు తీసుకుంటూ ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో అర్రమం ధశరథ్, జవాజ యాదగిరి, రెబ్బ సదానంద్, అర్రమం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలులి

## పర్యవేక్షించిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

**మొత్తం అభ్యర్థులు: 7,941**

**హాజరైన వారు: 3,086**

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు మిర్యాలగూడలో ప్రశాంతంగా ముగిశాయి. మిర్యాలగూడ పట్టణం, మండలంలో మొత్తం 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పేపర్-1 పరీక్ష ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం నిర్వహించబడింది.పరీక్షల కోసం 160 మంది సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లతో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో సెక్షన్ 144 అమలు చేయడంతో పాటు అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసిన అనంతరం మాత్రమే పరీక్షా హాలులోకి అనుమతించారు.28 పరీక్షా కేంద్రాలకు మొత్తం 7,941 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, పేపర్-1కు కేవలం 3,086 మంది హాజరయ్యారు. మిగతా 4,855 మంది గైర్హాజరయ్యారు. పేపర్-2కు 3,062 మంది హాజరుకాగా, 4,879 మంది గైర్హాజరయ్యారు. పేపర్-1కు హాజరైన అభ్యర్థుల్లో 24 మంది తర్వాతి పేపర్‌కు దూరమయ్యారు. మొత్తం చూస్తే మిర్యాలగూడలో 60 శాతం అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షలకు హాజరు కాలేకపోయారు.పరీక్షల ఏర్పాట్లను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ పర్యవేక్షించారు. ఆయన వెంట తహసిల్దార్ హరిబాబు, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ వెంకటరమణ, అసిస్టెంట్ కోఆర్డినేటర్ రాజు, రూట్ ఆఫీసర్లు, ఇతర అధికారులు పర్యటించారు.మినా మహిళా ఇంజినీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఉదయం 9:30 గంటల తర్వాత వచ్చిన ఏడుగురు అభ్యర్థులను రూరల్ ఎస్ఐ పి. లోకేష్ పరీక్షా హాలులోకి అనుమతించకపోవడంతో వారు నిరాశతో వెనుదిరిగారు.పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకపోవడం విశేషం. పోలీసులు, అధికారులు పకడ్బందీగా వ్యవహరించి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేశారు.



# అక్రమ రవాణా బియ్యం పట్టివేత

**కోదాడ డిసెంబర్ 15 క్రైమ్ మిర్రర్ :** కోదాడ డిప్యూటీ తహశీల్దార్ సివిల్ సప్లైస్ రామిరెడ్డి కి పీడీఎస్ రైస్ గురించి అందిన సమాచారం మేరకు లక్ష్మీపురం ,కోదాడ కి వెళ్లి కొండ వెంకటేశ్వర్లు, చిట్యాల నరసింహ రావు ల ఇళ్లలో తనిఖీ చేసి వారి వద్ద నుంచి 25.5క్వింటాళ్ల పెద ప్రజలకు చెందాల్సిన పీడీఎస్ బియ్యం నిల్వ చేసినారు, వీరిద్దరికీ గ్రామ డీలర్ మాణిక్యం కోటేశ్వర రావు అమ్మినట్టు వారు రామి రెడ్డి కి తెలిపినారు.. రేషన్ బియ్యం సీజ్ చేసిన డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, నరసింహ రావు, డీలర్ కోటేశ్వర రావు లపై ఫిర్యాదు ఇవ్వగా కోదాడ టౌన్ సిఐ T. రాము పర్యవేక్షణ లో టౌన్ SI Sk. సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు



# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు గౌడ్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఎర్రం పోటీ లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించడం జరిగింది. ఆదివారం ఈ విషయం తెలుసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం 3000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇప్పాయిపల్లి మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, వెన్నచేటి నారాయణ టైలర్ నర్సింలు గౌడ్, వడ్డే చిన్న వెంకటయ్య, మెరుగు నరేష్, టీచర్ బాలయ్య, బోరింగ్ నర్సింలు ఎర్రం బాలకృష్ణయ్య ఎర్ర మైబు పోటి నరసింహులు పోటీ శ్రీను గడ్డమీది మల్లయ్య, ఎర్రం ఎల్లయ్య ఎర్రం పోటీ చిన్న నరసింహులు పోతగళ్ల బాలకృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ ఎన్నికలు



**గట్టుప్పల్, డిసెంబర్ 15(క్రైమ్ మిర్రర్):** గట్టుప్పల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నూతన బూత్ అధ్యక్షుల ఎన్నికకు సంబంధించి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం శక్తి కేంద్రం ఇంచార్జ్ పరకాల శ్రీనివాసు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య శక్తి కేంద్ర ఎన్నికల అధికారి నాగులగాని శ్రీనివాసు ముఖ్యఅతిథిగా హాజరై నూతన బూత్ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగినది. బూత్ అధ్యక్షులుగా 187 బూత్ అధ్యక్షులు, భావండ్ల యాదగిరి , 188 బూత్ అధ్యక్షులు పగిళ్ల శంకర్ , 189 బూత్ అధ్యక్షులు కౌడాగాని శేఖర్, 190 బూత్ అధ్యక్షులు కర్నాటి ప్రవీణ్ , 191 బూత్ అధ్యక్షులు తిరందాస్ ఆంజనేయులు, 192 బూత్ అధ్యక్షులు మండల శ్రవణ్ లను, నూతన బూత్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన మత్స్యకార సంఘం నాయకులు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** కుల్కచర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నుకోబడిన బిఎస్ ఆంజనేయులు ముదిరాజును వికారాబాద్ జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ చింతకాయల బసయ్య అలాగే వీరంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్కని చంద్రయ్య గార్లు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంచర్ల మొగులయ్య, పీరంపల్లి గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బక్కని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కుల్కచర్ల మండల అధ్యక్షులు చింతకాయల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఆలయానికి దేపల్లి అశోక్ గౌడ్ విరాళం



**క్రైమ్ మిర్రర్, నందిగామ:** నందిగామ మండల పరిధిలోని నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణంలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్ , భార్య మాజీ ఎంపీటీసీ జ్యోతి , కుమారుడు ఉత్తేజ్ దేవాలయ నిర్మాణానికి విరాళంగా రూ. 1,00116 లు విరాళంగా గురుస్వామి గిరేషం కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో నిర్మిస్తున్న దేవాలయానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో దేవాలయ కమిటీ సభ్యులు బతుకు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బంటారం సుదర్శన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్, బీసీ సంఘము అధ్యక్షుడు తుమ్మల నర్సింహా,నవపేట శేఖర్, చించేటి క్రిష్ణ, జంగయ్య, ఎన్కిరాల నర్సింహా, మల్లేష్ యాదవ్, నిరంజన్, వడ్ల రమేష్, మాణిక్యం,నాట్కో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్ పేటలోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన వివిధ రకాల ఆహార పదార్థముల ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. అన్ని రకాల వంటకాలతో దాదాపు వందకు పైగా వివిధ వంటకాల స్టాల్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప వైస్ చైర్మన్, బెర్లు శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ చదువుతో పాటు జీవితం మీద సంపూర్ణ అవగాహనకై, అన్నిరంగాల్లో ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు. పెద్ద ఎత్తున హాజరైన పేరెంట్స్ మాట్లాడుతూ లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలోని విద్యార్థుల ప్రతిభని చూస్తే, పిల్లల భవిష్యత్ మీద సంపూర్ణ నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

## పిఎన్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఏకశిలా పర్వతమైన శ్రీ పాంబండ రామలింగేశ్వర ఆలయం అభివృద్ధికి కృషి చేయాలని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ సూచించారు. ఆదివారం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డిని వారు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి పాండు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతకాయల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నాయకులు కొర్దుటి భాను,పుర్ర.బాబు, మొగులయ్య, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీలక్ష్మి బెల్లం చాయ్ షాప్ ను ప్రారంభించిన దేపా భాస్కర్ రెడ్డి

### స్వయం ఉపాధిపై యువత రాణించాలిు దేపా భాస్కర్ రెడ్డి

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్ ):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ మంఖల్ సమీపంలో శనివారం బాకీ రాజ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి బెల్లం చాయ్ షాప్ ను ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత స్వయం కృషి ఉపాధికై ముందడుగు వేయాలని కోరారు వినియోగదారులకు నాణ్యమైన రుచికరమైన ఛాయిని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివగల్ల యాదయ్య రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత గడ్డి అన్నారం మార్కెట్ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కప్పల రాజు,బాకీ ప్రకాష్,సల్మాన్ తుంటేపల్లి గిరి, కరుణాకర్, కామల మహేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శతక బాదారు..

## ట్రావిస్ హెడ్, స్మిత్ సెంచరీలు

### ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 405/7

### బుమ్రా పాంచ్ పటాకా

పెట్టని కోటలాంటి గబ్బాపై ఆస్ట్రేలియా పట్టు బిగిస్తున్నది. తొలి రోజు ఆట వరుణుడిదైతే మలి రోజు భారత బౌలర్లను వీరబాదుడు బాదుతూ ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ సూపర్ సెంచరీలతో కదంతొక్కారు. టాపార్డర్ పనిపట్టామనుకున్న టీమ్ఇండియా ఆశలపై నీళ్లు గుమ్మరిస్తూ హెడ్, స్మిత్ గబ్బాలో పరుగుల వరద పారించారు. టీమ్ఇండియాకు కొరకరాని కొయ్యగా మారిన హెడ్ మరోమారు ధనాధన్ సెంచరీతో విరుచుకుపడ్డాడు. బౌలర్లను ఏమ్రాతం లెక్కచేయకుండా బౌండరీలతో దుమ్మురేపాడు. ఫామ్‌లేమితో ఎదురవుతున్న విమర్శలకు స్మిత్ సెంచరీతో చెక్ పెట్టాడు. హెడ్, స్మిత్ శతకాలతో భారీ ఆధిక్యం దిశగా సాగిన ఆసీస్‌ను బుమ్రా దెబ్బతీశాడు. సహచరులు విఫలమైన చోట ఒంటరి ప్రదర్శనతో కంగారూల నడ్డివిరిచాడు. మూడు రోజులు మిగిలున్న టెస్టులో భారత్‌పై ఆసీస్ ఆధిక్యం కొనసాగుతున్నది.





బ్రిస్బేన్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ(బీజీటీ) సిరీస్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య రసవత్తర పోరు జరుగుతున్నది. చెరో టెస్టు గెలిచి 1-1తో సమంగా మూడో టెస్టులో అడుగుపెట్టిన ఇరు జట్లు హెూరాహెూరీగా తలపడుతున్నాయి. సొంతగడ్డపై పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ఆసీస్ ప్రయత్నిస్తుంటే.. టీమ్ఇండియా దీటైన పోటీనిచ్చేందుకు సై అంటున్నది. టెస్టు తొలి రోజు ఆటకు వరుణుడు అంతరాయం కల్గించగా, రెండో రోజు షెడ్యూల్ కంటే అరగంట ముందు మ్యాచ్ ప్రారంభించారు. ఓవర్‌నైట్ స్కోరు 28/0తో ఆదివారం ఆట కొనసాగించిన ఆసీస్ 7 వికెట్ల నష్టానికి 405 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్(160 బంతుల్లో 152, 18ఫోర్లు), స్టీవ్ స్మిత్(190 బంతుల్లో 101, 12ఫోర్లు) సెంచరీలతో విజృంభించారు.

అడిలైడ్ జోరును బ్రిస్బేన్‌లోనూ కొనసాగిస్తూ హెడ్ మరోమారు సెంచరీతో టీమ్ఇండియాపై విరుచుకుపడ్డాడు. అలెక్స్ క్యారీ(45), స్టార్క్ (7) క్రీజులో ఉన్నారు. బుమ్రా (5/72) ఒంటరి ప్రదర్శన కనబర్చగా, సిరాజ్ (1/97), నితీశ్‌కుమార్(1/65) ఒక్కో వికెట్ ఖాతాలో వేసుకున్నారు. చేతిలో మూడు వికెట్లు ఉన్న ఆసీస్ భారీ స్కోరుపై దృష్టి పెట్టింది. తొలి సెషన్‌లో కంగారూలకు కళ్లెం వేయకపోతే భారత్ భారీ మూల్యం చెల్లించుకోవడం ఖాయం. మిగిలిన మూడు రోజులు వాతావరణం అనుకూలించే అవకాశం లేదన్న వార్తల నేపథ్యంలో టీమ్ఇండియా బ్యాటింగ్‌పై ఆందోళన నెలకొన్నది.

**హెడ్, స్మిత్ మోత:**

రెండో రోజు తొలి ఇన్నింగ్స్‌కు దిగిన ఆసీస్‌కు మెరుగైన శుభారంభం దక్కలేదు. బీజీటీ సిరీస్‌లో తమకు చేదు మాత్రగా మిగిలిన బుమ్రా మరోమారు ఆసీస్ ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజ(21), మెక్‌స్వినీ(9) పెవిలియన్ పంపి ఆసీస్ శిబిరంలో ఆందోళన రేపాడు. ఇన్నింగ్స్ మొదలైన నాలుగో ఓవర్‌లోనే తొలుత ఖవాజను స్వింగ్ డెలివరీతోబుమ్రా తొలివికెట్‌గా సాగనంపాడు. ఆ తర్వాత..మెక్‌స్వినీ..కోహ్లీకి క్యాచ్ ఇచ్చి ఖవాజను అనుసరించాడు. దీంతో ఆసీస్ 38 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. ఈ తరుణంలో లబుషేన్(12), స్మిత్ ఇన్నింగ్స్‌ను గాడిలో వేసే ప్రయత్నం చేశారు. క్రీజులో కుదురుకునేందుకు వీరు ప్రయత్నం చేయగా, బౌలింగ్ మార్పుగా వచ్చిన తెలుగు యువ ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌రెడ్డి..లబుషేన్‌ను ఔట్ చేసి భారత్‌ను పోటీలోకి తీసుకొచ్చాడు. దీంతో 75 పరుగులకే ఆసీస్ 3 వికెట్లు కోల్పోయింది. ఈ తరుణంలో స్మిత్‌కు హెడ్ జత కలువడం ఇన్నింగ్స్ గతిని మార్చింది.

సిరీస్‌లో తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ హెడ్..ఆది నుంచే భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. హెడ్‌ను అడ్డుకునేందుకు అటాకింగ్ ఫీల్డ్ పెట్టాల్సిన కెప్టెన్ రోహిత్..సింగిల్స్‌కు అవకాశమివ్వడంతో అతని పని సులువైంది. ఇదే అదనుగా క్రీజులో పాతుకుపోయిన హెడ్..బౌండరీలతో విరుచుకుపడ్డాడు. స్వల్ప గాయంతో సిరాజ్ ఓవర్ మధ్యలోనే పెవిలియన్ వెళ్లడం కొంత అలజడి కల్గించింది. కొత్త బంతి కోసం ప్రధాన బౌలర్లకు విశ్రాంతినిచ్చిన రోహిత్..జడేజా, నితీశ్‌తో బౌలింగ్ చేయించడం హెడ్, స్మిత్‌కు కలిసొచ్చింది.

ఈ క్రమంలో హెడ్ తొలుత సెంచరీ ఖాతాలో వేసుకోగా, ఆకాశ్‌దీప్ బౌలింగ్‌లో సింగిల్‌తో ఈ ఏడాది తొలి సెంచరీని స్మిత్ అందుకున్నాడు. ఓవరాల్‌గా టెస్టుల్లో స్మిత్‌కు ఇది 33వది కాగా, భారత్‌పై 10వ కావడం విశేషం. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని బుమ్రా విడదీయడం మ్యాచ్‌ను మలుపుతిప్పింది. బుమ్రా బౌలింగ్‌లో రోహిత్ క్యాచ్‌తో స్మిత్ ఔట్ కావడంతో నాలుగో వికెట్‌కు 241 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత వచ్చిన మార్ష్(5), హెడ్ పరుగు తేడాతో పెవిలియన్ చేరడంతో భారత్ ఊపిరి పీల్చుకుంది. ఆఖర్లో మళ్లీ బౌలింగ్‌కు వచ్చిన సిరాజ్..కెప్టెన్ కమిన్స్(20)ను ఔట్ చేశాడు.

**సంక్షిప్త స్కోర్లు**

**ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్:** 101 ఓవర్లలో 405/7(హెడ్ 152, స్మిత్ 101, బుమ్రా 5/72, నితీశ్ 1/65).

## ముంబైదే ముస్తాక్ అలీ

బెంగళూరు: సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో ముంబై విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్లో ముంబై 5 వికెట్ల తేడాతో మధ్యప్రదేశ్‌పై అద్భుత విజయం సాధించింది. ఎంపీ నిర్దేశించిన 175 పరుగుల లక్ష్యఛేదనలో ముంబై 17.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. 47 పరుగులకే పృథ్వీషా(10), కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(16) వికెట్లు కోల్పోయిన ముంబైని సీనియర్లు సూర్యకుమార్‌యాదవ్(48), రహానే(37) ఆదుకున్నారు. వీరిద్దరు కలిసి మూడో వికెట్‌కు 52 పరుగులు జతచేశారు. అయితే 14.4 ఓవర్లలో ముంబై 129 పరుగులకు 5 వికెట్లు కోల్పోయింది. ఈ తరుణంలో సూర్యాంశ్ శెడ్జె(15 బంతుల్లో 36 నాటౌట్), అథర్వ(16 నాటౌట్) చెలరేగడంతో ముంబై గెలుపు వాకిట నిలిచింది. త్రిపురేశ్‌సింగ్(2/34) రెండు వికెట్లు తీశాడు. తొలుత కెప్టెన్ రజత్ పాటిదార్(40 బంతుల్లో 81 నాటౌట్, 6ఫోర్లు, 6సిక్స్‌లు) అజేయ అర్ధసెంచరీతో ఎంపీ 20 ఓవర్లలో 174/8 స్కోరు చేసింది. పాటిదార్ మినహా ఎవరూ పెద్దగా రాణించలేకపోయారు. శార్దుల్, రోస్టన్ రెండేసి వికెట్లు తీశారు. సూర్యాంశ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', రహానే 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' దక్కింది.



## యువ భారత్ బోణీ

### పాకిస్థాన్‌పై ఘన విజయం



కౌలాలంపూర్: అరంగేట్రం ఆసియా అండర్-19 మహిళల టీ20 ఆసియాకప్‌లో యువ భారత్ అదిరిపోయే బోణీ కొట్టింది. ఆదివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. పాక్ నిర్దేశించిన 68 పరుగుల లక్ష్యాన్ని టీమ్ఇండియా ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. యువ ఓపెనర్ గొంగడి త్రిష(0) పరుగుల ఖాతా తెరువకుండానే నిష్క్రమించగా, కమిలిని(44 నాటౌట్), సనికా చాల్కె(19 నాటౌట్) జట్టును గెలుపు తీరాలకు చేర్చారు.


GHMC

hmda
Growing Global

TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
5 సోమవారం 16-12-2024

# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పంచాయతీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క





**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రైతు లేనిదే రాజ్యం లేదని వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పంచాయతీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు అనసూయ సీతక్క సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో నూతన మార్కెట్ కమిటీ అలాగే పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కళ్ళల్లో సంతోషం చూడాలని అనధికాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ వైస్ చైర్మన్ రామ్మోహన్ తో సహా మిగతా సభ్యులను అలాగే పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి చొరవతో కుల్కచర్ల మార్కెట్ కమిటీ ని అలాగే పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని అభివృద్ధి పరిచే విధంగా సంబంధిత మంత్రి కొండ సురేఖ గారిచే ఎండోమెంట్ కింద అధిక నిధులు తెప్పించే విధంగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జాయింట్ కలెక్టర్ లింగ నాయక్, పాంబండ రామలింగేశ్వర సీఈవో సుధాకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీమ్ రెడ్డి, కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, ఏఐసీసీ అధికార ప్రతినిధి ఈ. రాములు, బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తమ భూమిని అక్రమంగా కబ్జాకు వ్యక్తులపై పై పాల్పడి. చర్యలు చేపట్టండి.. బాధితులు

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** తమ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న బడా వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలువురు బాధితులు ఆర్.జి పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది . బాధితులు తెలిపిన తమ పూర్వ ప్రకారం నుండి వచ్చిన భూమిని అక్రమంగా కొంతమంది వ్యక్తులు కాజేష్ ఎందుకు వ్యక్తం చేసినట్లు అందులో ముఖ్యంగా శంషాబాద్ కు చెందిన రియల్ వ్యాపారి పాల్పడినట్లు తెలిపారు. వ్యక్తిపై ఇప్పటికే పోలీస్ స్టేషన్లో చేసినట్లు సదరవ్యక్తిపై రెండు కేసులు నమోదు బాధితులు తెలిపారు. అక్రమంగా తమ పలాని స్వాధీనం చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తమ పూర్వీకుల నుండి వచ్చిన ఆస్తిని కార్చేసేందుకు వ్యక్తుల వ్యక్తుల తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

# ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### ఎస్ సి బాలుర వసతి గృహ మెనూ చార్జీల పెంపు

### మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో మేరీ స్వర్ణ కుమారి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శనివారం నాంపల్లి మండల కేంద్రంలోని ఎస్ సి బాలుర వసతి గృహంలో డైట్, కాస్మెటిక్ మెనూ చార్జీలు పెరుగుదల వివరాల విడుదల కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి స్వర్ణ కుమారి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో వుండి చదువుకునే విద్యార్థులకు మెనూ చార్జీలను పెంచడం సంతోషకరమైన విషయమని, పెరిగిన చార్జీలు ఈ నెల నుండి అమలులోకి వస్తాయని, మూడవ తరగతి నుండి పీజీ వరకు చదువుకునే విద్యార్థులకు ఉపయోగపడుతుందని, దీంతో ప్రభుత్వ వసతి గృహాలలో ఉండి చదువుకునే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని వారికి నాణ్యమైన బోజన సదుపాయాలు కల్పించాలని, ఎస్ సి బాలుర గృహ వార్డెన్ వర్కర్లకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఉన్న విద్యార్థులకు ముఖ్యంగా విద్యుత్ సప్లై, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఏలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రభుత్వ ప్రత్యేక అధికారికి మండల అభివృద్ధి అధికారికి పలువురు తెలిపారు. వారు వెంటనే కలెక్టర్ దృష్టికి వెళ్లి వారితో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా మున్ముందు తగు జాగ్రత్తలు తీసుకుంటామని శీతాకాలంలో చలికి తట్టుకోవడానికి దుప్పట్లు పంపిణి చేస్తామని, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, యువజన నాయకుడు నేతళ్ల కొండల్, మేకల కొండలు,సుదర్శన చారి నాగరాజు, గణేష్, సీనియర్ జర్నలిస్టు గురు పాదం తదితర ముఖ్య నాయకులు విలేకర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శంకుస్థాపన చేశారు... అభివృద్ధి పనులు చేయడం మరిచారు...


### అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులు ఇబ్బందులు పడుతున్న ప్రజలు.

### రెండు సంవత్సరాలు గడుస్తున్నా పనులు చేపట్టడంలో అధికారుల నిర్లక్ష్యం.

### ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి చొరవ తీసుకోని సమస్య పరిష్కరించాలి.








**గండిపేట్(క్రైం మిర్రర్): అసంపూర్తిగా** నిలిచిపోయిన పనుల కారణంగా ప్రజలు అనేక అవస్తలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. శంకుస్థాపనలు చేస్తున్నారు... పనులను చేయడం మరిచిపోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ బృందావన్ కాలనీ ఎర్రకుంటలో నూతన సీసీ డ్రైన్ వేయ్యడానికి 2.15కోట్లతో 2022లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి కొన్ని రోజులు సజావుగానే పనులు జరిగినప్పటికి అర్ధంతంగా పనులను పూర్తిగా నిలిపి వేశారు. దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఈ పనులు జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో సమస్య తీవ్రతను అధికారుల చుట్టు, ప్రజా ప్రతినిధుల చుట్టు తిరిగి ప్రజలు అవస్తలు పడ్డారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల ఇళ్లకు తిరిగి పనులను చేపట్టాలని ప్రాదేయపడి నిధులను సమకూర్చుకున్నారు. కానీ ఆ ముచ్చట మూనాళ్ల ముచ్చటగా మారిపోయింది. పనులకు శంకుస్థాపన చేసి అలా వదిలి వేశారు.

**విజృంభిస్తున్న దోమలు...**

ఎర్రకుంట మీదుగా డ్రైనేజీ నీరు కలిసి బృందావన్ కాలనీ గూండా ప్రవహిస్తున్నాయి. దీంతో ఈ ప్రాంతంలో జీవించాలంటే ప్రజలు ముక్కు మూసుకోని ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది. దుర్గంధభరితంగా మారడంతో ఈ ప్రాంతంలో దోమలు విజృంభిస్తున్నాయి. దీని కారణంగా ప్రజలు అనేక రోగాలబారినపడుతూ ఆసుపత్రుల చుట్టు తిరుగుతున్నారు. ప్రజలను ఇళ్ల నుంచి బయటకు రానివ్వకుండా, ఇంట్లో ఉండనివ్వకుండా దోమలు ప్రజలపై దాడులు చేస్తున్నాయి. చిన్నారులు, మహిళలు, వృద్ధులు అనేక మంది దోమల కాటు కారణంగా ఆసుపత్రిల్లో విష జ్వారాల బారినపడి చికిత్స చేయించుకుంటున్నారు. అసలే మలేరియా, డెంగ్యూ తదితర రోగాలు వ్యాప్తి చెందుతున్న ఈ తరుణంలో ఇలాంటి పరిస్థితి ఉండడంతో ప్రజలు మరింత భయాందోళనకు గురవుతున్నారు.

**ప్రజాప్రతినిధులు చోరవ తీసుకోవాలి....**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ విలేజ్ బృందావన్ కాలనీ ఎర్రకుంట ప్రాంతంలో ప్రజలు జీవించాలంటేనే దయనీయ పరిస్థితి ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన ఎవరు స్పందించడం లేదని వెల్లడిస్తున్నారు. ప్రశ్నించే వారు లేకపోవడంతో అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అనే దోరణిలో ఉంటున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిలు చోరవ తీసుకోని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే






**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కారేగం,ధర్మారం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదివారం జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చి మనో ధైర్యం తెలిపారు.అనంతరం మార్ధండ గ్రామ గవర్నమెంట్ పీటీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు.వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీపీ కవిత విజయ్,మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ నర్సాగౌడ్,తిమ్మనగర్ మాజీ సర్పంచ్ పండరీ,చిన్న కొడప్గల్ మాజీ సర్పంచ్ కవిత శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఏఎంసి డైరెక్టర్ మహిపాల్ రెడ్డి,పిట్లం మండల ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ కె.విజయ్ కుమార్,ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరంజీవి ఇంటికి కుటుంబంతో పాటు వెళ్లిన 'అల్లు అర్జున్'

మెగాస్టార్ చిరంజీవి ఇంటికి సినీ హీరో అల్లు అర్జున్ తన సతీమణి స్నేహ, పిల్లలతో కలిసి వెళ్లారు. తనతో పాటు అల్లు అరవింద్ కూడా ఉన్నారు. సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ అరెస్ట్ అయిన వెంటనే చిరు, సురేఖ ఇద్దరూ బన్నీ ఇంటికి వెళ్లిన విషయం తెలిసిందే. ఆ సమయంలో స్నేహకు వారు అధైర్య పడొద్దని చెప్పారు. ఈ కేసులో బెయిల్ ద్వారా అల్లు అర్జున్ జైలు నుంచి విడుదలయ్యాక నేరుగా జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లోని గీతా ఆర్ట్స్ కార్యాలయానికి చేరుకున్నారు. తన న్యాయవాది నిరంజన్‌రెడ్డితో చర్చించాక.. తన నివాసానికి వెళ్లారు. అనంతరం ఆయన్ను పరామర్శించేందుకు టాలీవుడ్ మొత్తం కదిలి ఆయన ఇంటికి వెళ్లింది. అందుకు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి కూడా.








# సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న ప్రణయ గోదావరి








## సినిమాపై నిర్మాతకున్న ఫ్యాషన్ ప్రతి సీన్లో కనిపిస్తుంది

## పేపర్ బాయ్ నుంచి సినిమా ప్రొడ్యూసర్ గా ఎదిగిన లింగయ్య

## ప్రేక్షకులను అలరిస్తున్న సినిమా సంగీతం... పాటలు





(క్రైమ్ మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి)

విలేజ్ బ్యాక్ డ్రాప్ నేపథ్యంలో తెలంగాణ ప్రాంత నిర్మాత లింగయ్య నిర్మించిన కంటెంట్ బేస్డ్ మూవీ ప్రణయ గోదావరి. ఈనెల 13వ తేదీన విడుదలైన ప్రణయ గోదావరి చిత్రం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. నూతన హీరో, హీరోయిన్లను సదన్, ప్రియాంక ప్రసాద్ లను పరిచయం చేస్తూ, డైలాగ్ కింగ్ సాయి కుమార్ ప్రత్యేక పాత్రలో దర్శకుడు పి ఎల్ విగ్నేష్ ఈ సినిమా రూపొందించాడు. పి ఎల్ వి క్రియేషన్స్ పతాకంపై అంతా నూతన నటీనటులు, సాంకేతిక నిపుణులను పరిచయం చేస్తూ, నూతన నిర్మాత లింగయ్య ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీ పడకుండా నిర్మించాడు. చిత్ర నిర్మాణం కోసం తన వద్ద సరి పోను డబ్బులు లేకపోయినప్పటికీ, సినిమాపై తనకున్న ఫ్యాషన్ తో స్నేహితుల వద్ద అప్పులు చేసి మరి సినిమా నిర్మాణాన్ని పూర్తి చేశాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారిగా కొనసాగుతున్న లింగయ్య గతంలో పేపర్ బాయ్ గా తన జీవితాన్ని ప్రారంభించి అంచెలంచలుగా ఎదుగుతూ స్థిరాస్తి వ్యాపారంలో సక్సెస్ ఫుల్ గా నిలిచి, సినీ రంగంపై తనకున్న మక్కువతో తొలి ప్రయత్నంగా ప్రణయ గోదావరి అనే సినిమా నిర్మించాడు. అంతా కొత్తవారితో నిర్మించినప్పటికీ సినిమా కథ, కథనంలో కొత్తదనం, గోదావరి గ్రామీణ నేపథ్యంలో సాగిన ఈ కథ యువతరాన్ని బాగా ఆకట్టుకుంటుంది. ప్రతి సీన్ ఎలివేట్ చేసే విధానం మార్కండేయ అందించిన సంగీతం ప్రేక్షకులను సీట్లలో కట్టిపడేస్తోంది. ఇక సినిమాలోని పాటలు యువతరాన్ని ఉర్రూతలూగిస్తున్నాయి. సినిమా కు మార్కండేయ అందించిన నేపద్య సంగీతం, పాటలు అదనపు ప్లస్ అని సినీ అభిమానులు చెబుతున్నారు. సినిమా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతున్న నేపథ్యంలో నిర్మాత లింగయ్య క్రైమ్ మిర్రర్ ప్రత్యేక ప్రతినిధితో మాట్లాడుతూ సినిమాల పట్ల మొదటి నుంచి తనకు ఉన్న మక్కువ తో ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపాడు. తొలి ప్రయత్నం గానే ప్రేక్షకులతో పాటు, సినీ ప్రముఖులు, విమర్శకుల అభినందనలను అందుకోవడం ఇన్నాళ్లు తాము పడిన కష్టాన్ని మరిచిపోయేలా చేసిందన్నాడు. ఒక మంచి సినిమా ప్రేక్షకులకు అందించాలనే ప్రయత్నంలో భాగంగా ఎన్నో ఓడిదొడుకులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నాడు. ప్రస్తుతం సినిమా విజయవంతంగా ప్రదర్శింపబడుతుండడం తో సినిమా యూనిట్ తో పాటు, తాను పడిన కష్టానికి ఫలితం దక్కిందని భావిస్తున్నట్లు తెలిపాడు. ఈ సినిమాకు మరింత పెద్ద విజయాన్ని చేకూర్చి తనలాంటి నూతన నిర్మాతలను ఆశీర్వదించాలని ప్రేక్షకులను కోరాడు.







Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.